వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 03 అక్టోబర్ 2023

వృద్ధురాలిన కాపాడిన బి.మఠం కానిస్టేబుళ్లను అభినందించిన ఎస్పీ

కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

బి.మఠం పరిధిలో బ్రహ్మం సాగర్ - పోరుమామిళ్ల కాలువలో జ్ఞానమ్మ అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న సమాచారంతో వెంటనే స్పందించి రంగంలోకి దిగి కాపాడిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఓబులయ్య, నగేష్‌లు వృద్ధురాలి ప్రాణాలు కాపాడడం అభినంద నీయమని పోలీసు శాఖ ఔన్నత్యాన్ని మరింత పెంపొందించారని ఎస్పీ పేర్కొన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు.

సత్తా చాటిన డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు

వైవీయూ అక్టోబర్ 2, ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఫోటోగ్రఫీ కాంటెస్ట్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జరిగిన పోటీలలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు మొదటి మూడుస్థానాల్లో గెలిచి సత్తా చాటారు. గెలుపొం దిన విద్యార్థులకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఐఏఎస్ శ్రీ సూర్య సాయి ప్రవీణ్ చంద్ చేతుల మీదుగా ఫ్రైజ్ మనీ, సర్టిఫికెట్స్ అందజేశారు. మొదటి ఫ్రైజ్ మనీ సాయి 10,000, రెండవ ఫ్రైజ్ మనీ దామో దర్ 5,000 మూడవ ఫ్రైజ్ మనీ అలీ 2,500 మూడు బహుమతులు మన యూనివర్సిటీ మూడవ సంవత్సరం చదువుతున్న ఫొటో గ్రఫీ విద్యార్థులకే వచ్చాయి. యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. అంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

వత్తలూరు రోడ్డులో...

రూ.2కోట్లు విలువైన ప్రభుత్వ స్థలం కబ్జా

వత్తలూరులో చేపట్టిన అక్రమ నిర్మాణాలు

గతంలో ఆక్రమణలు తొలగించిన దృశ్యం

రాజంపేట అర్బన్ అక్టోబర్ 2, ప్రభాతవార్త

సబ్ కలెక్టర్ కార్యాలయానికి కిలో మీటరు దూరం... తహశీల్దారు కార్యాలయానికి 2. కిలోమీటర్ల దూరం. అది ప్రభుత్వ స్థలమని అధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలుసు. అ క్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పక్కాగా తెలుసు. అందుకే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడ కనిపించినా దర్జాగా దోచుకుంటున్నారు. ఎవడబ్బసొమ్మని ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి దర్జాగా అమ్ముకుంటున్నారు. ఒకటిన్నర సెంటు కోసం మండల కేంద్రానికి ఎక్కడో దూరంగా జగనన్న లేఅవుట్‌లో సెంటు స్థలం కోసం అష్టకష్టాలు పడుతున్న ప్రజలు అక్రమ భూకబ్జాలు చూసి లబోదిబోమంటున్నారు. ఇదెక్కడి న్యాయ మని ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ కేంద్రమైన రాజంపేటలో రూ.2కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణకు సంబంధించి వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

రాజంపేట మండలం వత్తలూరు రోడ్డులో పాత సర్వేనెంబరు 594లో 20 ఎకరాల పైబడి ప్రభుత్వ స్థలముంది. ఇక్కడే ఎన్టీఆర్ కాలనీని ఏర్పాటు చేశారు. అక్కడ పేదలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. వత్తలూరు మార్గం ప్రధాన రహదారి కావడంతో స్థలాలకు విలువ పెరిగింది. ప్రధానంగా ప్రయివేటు వ్యాపారులు రియల్ వెంచర్లు వేయడంతో ఆ భూములకు మరింతగా రేటు పెరిగింది. ఫలితంగా దీనిపై అక్రమార్కుల కన్ను పడడంతో వత్తలూరు రోడ్డులో ఆక్రమణలు వెలుగు చూశాయి. ఎన్టీఆర్ కాలనీ సమీపంలో వత్తలూరు రహదారి వెళ్తుంది. కొమ్మివారిపల్లె గ్రామానికి కూడా ప్రధాన రహదారి నుంచే దారి ఉంది. అటు గ్రామానికి ఇటు వత్తలూరు ప్రధాన రహదారికి కార్నర్‌బిట్‌గా 50సెంట్ల ప్రభుత్వ స్థలముంది. ఇక్కడ సెంటు రూ. 4 నుంచి రూ. 5 లక్షలు పలుకుతోంది. ఫలితంగా ఈ స్థలంపై కొందరు నేతల కన్ను పడింది. గతంలో భారీగా ఆక్రమణలు జరిగిన సందర్భంలో వార్త పత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు 25 సెంట్ల ఆక్రమణలు అధికారులు తొలగించారు. గతంలో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించిన పక్కనే తాజాగా 15 సెంట్ల స్థలంలో పిల్లర్లు వేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. కూచివారిపల్లె పంచాయతీ పరిధికి వచ్చే ఈ భూమిలో అక్రమ నిర్మాణాలపై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నాడు నిర్మాణాలు నిలిపి వేశారు. తాజాగా కొమ్మివారిపల్లెకు వెళ్లే దారి పక్కననేనన వత్తలూరు ప్రధాన రహదారికి పక్కనే 15 సెంట్ల స్థలంలో నిర్మాణం పనులు చేపట్టారు. ఇప్పటికే ఇసుక, కంకర తోలడంతో పాటు ఇనుప కడ్డీలు కూడా సిద్ధం చేశారు. ఈ విషయం స్థానిక క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులకు తెలిసినా కొందరు నేతల దెబ్బకు భయపడి ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఏర్పడిందని సమాచారం. అక్రమార్కులు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ అక్రమణకు పక్కనే రెండు నెలల కింద కొమ్మివారిపల్లె అరుంధతివాడకు వెళ్లే దారిలో వత్తలూరు పక్కనే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాన్ని (సర్వే నెం. 1584)లో ఆక్రమించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ స్థలాన్ని ఆలయం అభివృద్ధి కోసం విడిచి పెట్టామని అక్రమిస్తే సహించేది లేదని స్థానికులు హెచ్చరించడంతో అప్పట్లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకున్నా ఖాతరు చేయకుండా నిర్మాణాలు చేపట్టడంతో తహశీల్దార్లు సుబ్రహ్మణ్యంరెడ్డి 144 సెక్షన్ కూడా విధించారు. ప్రభుత్వ స్థలంలో ఎవరు అడుగు పెట్టినా క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. తాజాగా ఇదే సర్వేనెంబరు భూమిలో మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో స్థానికంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజా అవసరాలకు రహదారి పక్కనేఉన్న ఈ స్థలం ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో నాడు ఎన్టీఆర్ కాలనీ ఏర్పాటు చేసే సమయంలో పక్కన పెట్టారు. ప్రజా అవసరాలను కాదని తాము తమకే కావాలంటూ దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కూచివారిపల్లె గ్రామ సచివాలయం అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఆక్రమణలు అడ్డుకోకపోవడంతో స్థానిక రెవెన్యూ అధికారులపై ఒత్తిడి ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా సబ్ కలెక్టర్ కార్యాలయానికి కిలో మీటరు దూరంలో ఉన్న స్థలాలు ఆక్రమణకు గురవుతుంటే మిగిలిన చోట పరిస్థితి ఎలా ఉందో అధికారులే ఆలోచించాలి. ఇప్పటికనా అధికా రులు స్పందించి ప్రభుత్వ భూ ఆక్రమణపై తగిన చర్యలు తీసుకోవాలని కూచివారి పల్లె, కొమ్మివారిపల్లె అరుంధతివాడకు చెందిన స్థానికులు చెబుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టకపోతే ఆక్రమణకు గురైన స్థలంలోనే ఆందోళన చేపడ తా మని స్థానికులు హెచ్చరిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మిట్ట మీదపల్లెకు చెందిన ఓ నేత అది ప్రభుత్వ స్థలమని తెలిసినా రూ.25లక్షలకు విక్రయించినట్లు తెలిసింది. స్థలం కొన్న వ్యక్తి అందులో నిర్మాణ పనులు చేపట్టడంపై అధికారులు, రెవెన్యూ అధికారులు ఏవిధంగా వేచి చూడాల్సింది.

జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే

సంక్షేమ పథకాల క్యాలెండర్

కడప అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లొనే సంక్షేమ పథకాల క్యాలండర్ ద్వారా ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా.. 28/2 వ డివిజన్ మండి బజార్ సచివాలయం-2 లోని శారదా నిలయం స్కూల్ వీధిలో పలు వీధులు, ప్రాంతాలలో పర్యటన. స్థానిక 28/2 వ డివిజన్ మండి బజార్ సచివాలయం-2 లోని శారదా నిలయం స్కూల్ వీధి పలు వీధులు ప్రాంతాలను సందర్శించారు. సోమవారం స్థానిక 28/2 డివిజన్ కార్పొరేటర్ శ్రీ షేక్ అరీఫుల్లా ఆధ్వర్యంలో సచివాలయం-2 పరిధిలోని మండి బజార్ సచివాలయం-2 లోని శారదా నిలయం స్కూల్ వీధి లో పలు వీధులు, ప్రాంతాలలో లిగడప గడపకూ మన ప్రభుత్వం'' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత డి శారదా నిల యం స్కూల్ వీధి నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. 123 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమం లో భాగంగా ఉప ముఖ్యమంత్రికి అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ అరీ ఫుల్లా నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, నగర వైసిపి అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ రోటా కృష్ణ, నాయకులు సుబాసన్ బాషా, చెక్లెట్ గౌస్, జిలని, రాజా, ముసా సెట్, జిలాన్, జకీర్, షబ్బీర్, అహ్మద్, పస్తం అంజి, అరీఫుల్లా, ఎస్ట్ సెల్ వేణుగోపాల్ నాయక్, పవర్ అల్తాఫ్, బాదుల్లా, నాయకుర్రాళ్లు టివి సుబ్బమ్మ, పత్తి రాజే శ్వరి, కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్త లు ఆపాల్గొన్నారు.

అనుంపల్లెలో మూడు వ్యవసాయ బోర్లు ధ్వంసం

- లబోదిబోమంటున్న రైతు కుటుంబం

రాయచోటి రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామం అనంపల్లెకు చెందిన రైతులు శిబ్యాల అనసూయ, శిబ్యాల సుబ్బరాయుడు, మామిడి తోటలో ఏర్పాటు చేసుకున్నమూడు వ్యవసాయ బోర్లను అదే గ్రామానికి చెందిన కొంత మంది బోర్ల పైపులను పగలగొట్టి కేబుల్ వైర్లు తెగ్గోసి బోర్లలో వేసి రాల్లు వేసి ధ్వంసం చేసిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు తమ పొలంలో మామిడి చెట్లకు నీటి తడులను ఇస్తూ ఆ చెట్లను బతికించుకున్నారు. ఇది చూసి ఓర్వలేక కొందరు మూడు బోర్లకు సంబంధించిన మోటార్లు, పైపులు, కేబుల్లతో పాటు ధ్వంసం చేసి బోరుబావిలో వేసి ఆ బోరు బావులను పెద్ద పెద్ద గుండ్రాళ్లతో మూసేశారు. అప్పులు చేసి బోర్లు వేసుకున్నామని మమ్మల్ని చంపలేక మా బోరు బావులను ధ్వంసం చేశారని బోరున విలపించారు. ఈ మేరకు జరిగిన సంఘటనై రాయచోటి అర్బన్ పోలీసులు గ్రామానికి చెందిన అనుమానితులైన మోడెం చౌడయ్య, హరిప్రసాద్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

రాక్షస పాలనను అంతమొందిద్దాం

200మందితో భారీ రిలే నిరాహార దీక్ష

రిలే దీక్షలో నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్యచౌదరి

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని అందరం కలిసి అంతమొందించాల్సిన సమయం ఆసన్నమైందని పులివెందుల నియోజకవర్గ పరశీలకుడు బుగ్గయ్యచౌదరి అన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమండ్రి సెంట్రల్ జైలులో నారాచంద్రబాబు నాయుడు, ఢిల్లీలో లోకేష్‌బాబులు గాంధీ జయంతి సందర్భంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద సోమవారం నియోజకవర్గ సీనియర్ నాయకులు, యువనాయకులు, మహిళలు, కార్యకర్తలు, మండల నాయకులు, కార్యకర్తలు దాదాపు 200మందితో భారీ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పులివెందుల దీక్ష శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును జగన్‌మోహన్‌రెడ్డి కక్షపూరితంగానే అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. మహాత్మాగాంధీ ఆంగ్లేయుల అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన స్వతంత్ర భారతావనిలో మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి బ్రిటిష్ పాలనను తలపించేలా అరాచక పాలన చేస్తున్నా రన్నారు. అభివృద్ధి వైపు నడుస్తున్న రాష్ట్రాన్ని జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అధోగతికి చేర్చారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెదేపా వర్గాన్ని కేసులు పెట్టి ప్రధాన నాయకులను తప్పుడు కేసులతో జైలు పాలు చేసి ఎన్నికలు ఏకపక్షంగా చేసుకోవాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలకు అన్ని నిజాలు తెలుసునని వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్‌కు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు బుగ్గయ్యచౌదరి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి, బీటెక్ రవి తనయుడు మారెడ్డి రామిరెడ్డి, మార్కె ట్ కమిటి మాజీ ఛైర్మన్లు తూగుట్ల రాఘవరెడ్డి, తూగుట్ల మధు సూధన్‌రెడ్డి, సింహాద్రిపురం సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘు నాథరెడ్డి, జిల్లా కార్యదర్శి అమర్, పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, వేంపల్లె కన్వీనరు బాల సోమిరెడ్డి, జిల్లా రైతు విభాగపు కార్యదర్శి రామగంగిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు పుల్లారెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రాఘవ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి, మండల నాయకులు ఓబుళరెడ్డి, అభిరామ్, శివకంచిరెడ్డి, చక్రపాణిరెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, అశోక్, సూర్యనారా యణరెడ్డి, రాష్ట్ర మైనార్టిసెల్ అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా, జిల్లా బీసీ సెల్ నాయకుడు నాగరాజు, నాగి రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు యేసు, ఉలిమెళ్ల బాబురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహానాయకుడు

రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మహాత్మగాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, శాసన సభ వ్యవహారాల సమన్వయకర్త రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, వివిధ ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జా అవుతున్నవి....

ప్రభుత్వ భూములా? లేక అటవీశాఖ భూములా?

సిద్ధవటం అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దపల్లె మాధవరం ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలకు ఆనుకొని ఉన్న పెద్దపల్లి గ్రామం 937 సర్వేనెంబర్ యందు వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. గతంలో ఇదే సర్వే నెంబర్ 937లో సుమారు వందల ఎకరాల పైబడి భూమిని అటవీ శాఖకు కేటాయించడం జరిగినది ప్రభుత్వ భూమి అటవీశాఖకు రికార్డుల పరంగా చూపించారే తప్ప భూమి పై అటవీ శాఖకు కేటాయించిన భూమి చూపించక పోవడంతో రోజు రోజుకు ప్రభుత్వ భూమి అక్రమనకు గురవుతున్న ఇటు రెవిన్యూ అధికారులు కానీ అటు అటవీ శాఖ అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. వీరు ఆ భూమి మాది కాదంటే... మాది కాదని చెబుతుండడంతో ఆక్రమణ దారులు యథేచ్ఛగా భూమిని అక్రమిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ భూమి అయినా అటవీ శాఖ భూమైన కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ఒకరిపై ఒకరు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప పై సర్వే నెంబర్ విస్తీర్ణంలో ప్రభుత్వ రెవెన్యూ భూమి ఏది అటవీశాఖకు చెందిన భూమి ఏది అని హద్దులు చూపించకుండా ఉండడంతో కొందరు దొంగ దారిన రికార్డులను సృష్టించుకుని వందల ఎకరాల ప్రభుత్వ అటవీ భూములు కాజేసేం దుకు భూ బకాసురులు పావులు కదుపుతున్నారు. అయినా రెవిన్యూ , అటవీ శాఖల అధికారులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబం ధిత ఉన్నతాధికారులు స్పందించి వందల ఎకరాల ప్రభుత్వ భూములు పరాధీ నం కాకుండా ప్రభుత్వ రెవిన్యూ భూమి ఏది అటవీ శాఖకు చెందిన భూమి ఏదో హద్దులు ఏర్పాటు చేసి రక్షించాల్సిన బాధ్యత ఉందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు

అటవీ లోతట్టు ప్రాంతంలో తప్పిపోయిన యువకుడు

ఆందోళనలో గ్రామస్తులు -పోలీసుల ముమ్మర గాలింపు

గోపవరం,అక్టోబర్ 2 ప్రభాతవార్త;

మండలంలోని కాలువపల్లె పంచాయితీ పరిదిలో ఉన్న లక్కవారిపల్లె ఎస్సీకాలనీకి చెందిన 26 సంవత్సరాల బల్లి రవిశేఖర్ అనే యువకుడు ఆ గ్రామానికి సమీపానున్న అటవి లోతట్టు ప్రాంతానికి వెళ్లి అక్కడ అదృశ్యం అయ్యాడు. తప్పి పోయిన పశువును వెతికే క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ ప్రజలు తప్పి పోయిన వ్యక్తి ఆచూకీ కోసం తీవ్రంగా గాలించారు. ఆచూకీ లభ్యం కాక పోవడంతో పోలీసులను ఆశయించారు. ఈ మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి అడవిలోని లోతట్టు ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. డ్రోన్ కెమెరా తో పాటు అటవీ శాఖా సిబ్బందితో అణువణువు జల్లెడపట్టారు. అయినా ఫలితం కనిపించకపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అటవీ లోతట్టు ప్రాంతంలో హాని కల్గించే ఎన్నో ప్రమాదకరమైన జంతువులు ఉన్నాయి. కుమా రుని ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు సంటయ్య, ఓబులమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమయం గడిచే కొద్దీ ఇటు పోలీసులు అటు ప్రజలు బల్లి రవిశేఖర్‌కు ఏమైనా ప్రమాదం సంభవించి ఉంటుందేమోనని ఆదోళన చెందుతున్నారు.

అహింసా మార్గంలోనే జగన్‌కు బుద్ధి చెబుతాం

టిడిపి సీనియర్ నేత జగన్ రాజు

రాజంపేట,అక్టోబర్ 2 ప్రభాతవార్త;

అహింసా మార్గంలోనే జగన్‌కు బుద్ధి చెబుతాం అని టిడిపి సీనియర్ నేత జగన్ రాజు అన్నారు. స్థానిక చిన్న చావిడి వీధిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ తెల్ల దొరల పాలన నుంచి భారత జాతికి విముక్తి ప్రసాదించేందుకు బాపూజీ అహింస ఆయుధంతో పోరాడారని అదే స్ఫూర్తితో రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తూన్న ముఖ్యమంత్రి జగన్‌కు తెలుగు దేశం పార్టీ త్వరలోనే బుద్ధి చెబుతుందన్నారు.అనంతరం రాజమండ్రిలో చంద్రబాబు నాయుడు జైల్లో చేపట్టిన ఒకరోజు సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా స్థానికి మన్నూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో జగన్ రాజు ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షకు జనసేన పార్టీ నాయకులు కూడా మద్దతు పలికారు. సత్యాగ్రహం ఆయుదంగా గాంధీజీ తెల్ల దొరలకు వ్యతిరెకంగా పోరాడితే నేడు రా ష్ట్రంలో అరాచక పాలన చేస్తూ జగనుకు వ్యతిరేకంగా ప్రజలే పొరాడే పరిస్థితి వచ్చందన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన,అన్యాయం గురించి అడిగితే దాడులు చేయడం జైలుకు పంపడం లాంటి నీచ సంస్కృతి వచ్చిందన్నిరు.గాంధీ చెడు వినకు,చెడు మాట్లాడకు, చెడు చూడకు అనే మూడు కోతుల సూత్రాన్ని చెప్పా రన్నారు. అయితే జగన్ మాత్రం గాంధీజీ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజా రెడ్డి రాజ్యంగాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో అభివృద్ధిని గురించి మాట్లాడకు, అభివృద్ధి గురించి అడక్కు అభివృద్ధిని గురించి చూడకు అనే సూత్రా లను అమలు చేస్తూ న్నారని ధ్వజమెత్తారు. జగన్‌కు శాంతియుత పోరాటంతోనే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గంలోని జనసేనా నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని వారు పని చేసే మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్సై శ్రీని వాసులు అన్నారు. సోమవారం స్థాని క పోలీసుస్టేషన్‌లో హెడ్ కాని స్టేబుల్ గా పని చేస్తున్న ఎస్.మహ బూబ్‌బాషా బదిలీపై జమ్మల మడుగు వెళ్లారు. సోమవారం ఆయన రిలీవ్ కాగా ఎస్సై, సిబ్బంది ఘనంగా ఆయనను సన్మానించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో 5 సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్‌గా బాషా పని చేసి మెరుగైన సేవలు అందించారని తెలిపారు. ఉద్యోగ రీత్య మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై, స్థానిక పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీకి నివాళి అర్పించిన కార్పొరేటర్ ఉమాదేవి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనం గా నివాళులను 49వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ జి.ఉమా దేవి అర్పించారు. టీడీపీ నాయకులు జి.లక్ష్మిరెడ్డి, పిచ్చయ్య, మహిలా నాయకురాలు మహాత్మ గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా మహాత్మగాంధీ జయంతి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

భారత స్వాతంత్ర్య సమర యోధుడు అహింసవాది స్వర్గీయ మహాత్మ గాంధీ జయంతిని పురస్క రించుకొని వన్‌టౌన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెదేపా సీనియర్ నాయకులు వి.ఎస్.అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు గాంధీ దేశానికి చేసిన సేవ గురించి వివరించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోవెల కుంట్ల శ్రీనివాసులు, అలియాస్ నబీకోట శ్రీనివాసులు, తెదేపా ఉపాధ్యక్షులు నక్కల శివరాం, తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, 22, 38 డివిజన్ ఇన్‌ఛార్జిలు శ్రీని వాసులు, ఆదిల్, పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

భవ్యశ్రీ మృతికి కారకులైన నలుగురు హంతకులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్ వైఎఫ్) ఆశ్వర్యంలో డిమాండ్ చేస్తూ సోమవారం కడప నగరంలోని ప్రభు త్వ బీసీ సంక్షేమ కళాశాల వసతి గృహంలో ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు కొవ్వొ త్తుల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లా డుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో మహిళలకు, అమ్మాయిలకు రక్షణ లేదని తక్షణం భవ్యశ్రీ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా నాయకులు లోకేష్, చరణ్ పాల్గొన్నారు.

మహాత్ముడి 154వ జయంతి వేడుకలు

– ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

కడప క్రైం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమ వారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యా లయంలో ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ జాతి పిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అహింసనే ఆయుదంగా చేసు కొని బ్రిటీష్ వారిని ఎదిరించి శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా జాతిపితగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ వీరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ వైద్య విభాగం జోన్-6 అధ్యక్షులుగా డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు డా.పి.సతీష్‌కుమార్‌రెడ్డి

కడప కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

వైసీపీ వైద్య విభాగం జోన్-6 (కడప, నంద్యాల) అధ్యక్షులుగా డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి, కడప నగర అధ్యక్షులుగా డా.పి.సతీష్ కుమార్‌రెడ్డి నియ మితులయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ వైద్య విభా గం జోన్ అధ్యక్షులు డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి, డా.పి.సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లా డుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి, వైకాపా సీనియర్ నేత పుత్తా ప్రతాప్‌రెడ్డి ఆదేవాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించిందని తెలిపారు. వైద్య విభాగం, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పనిచేయడం వలన గుర్తించిన పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలకు దన్యవాదాలు తెలిపారు. వారి ఆశ యాలకు కట్టుబడి ప్రజలకు వైద్యవిభాగం ద్వారా సేవలు అందిస్తామని చెప్పారు.

ఘనంగా అమరవీరుల జయంతి వేడుకలు

పెద్దముడియం అక్టోబర్ 2 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర సమర యోధుడు, సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతి పితమహాత్మా గాంధీ, జై జవాన్, జైకిసాన్ నినాదంతో దేశాన్ని సైనికపరంగా, వ్యవసాయపర ంగా పటిష్ట పరిచిన దార్శనికుడు, భారత మాజి ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను సోమవారం ఎన్‌వోపల్లె పంచా యతీలోని సచివాలయంలో సర్పంచ్ పద్మావతి తిరుపాల్ ఘనంగా నిర్వహించారు. గాందీజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు దేశస్వాతంత్రం కోసం ఎన్నోకష్టాలు, సత్యాగ్రహాలు, తెల్లదొరల వద్ద లాటీచార్జీలు, జైలు జీవితాలు గడపారన్నారు. మండలంలోని అన్ని పంచాయితీలలో ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలను జరుపుకుని మహనీయులకు నివాళులు అర్పించారు.

మహాత్ముని ఆశయాల ఆచరణే గాంధీజీకి నిజమైన నివాళి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ మహాత్ముని ఆశయా లను ఆచరించినప్పుడే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమ వారం గాంధీ జయంతి సందర్భం గా స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఎంతో ఉన్నతమైన భావాలతో గాంధీ మహాత్ముడు జన్మించారని అహింసా నినాదంతో ప్రపంచానికి ఒక సిద్ధాంతాన్ని పరిచయం చేశారని కొనియాడారు మానవులు ఏ ఏ లక్షణాలతో జీవించాలో తెలియజేసిన మహానుభావుడు గాంధీ అని పేర్కొన్నారు ఇలాంటి మహాత్ముడు జన్మించిన గడ్డపై మనందరం జన్మించడం గొప్ప అదృష్టమని అభిప్రాయపడ్డారు నీతికి నిజాయితీకి మారుపేరైన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు అవినీతి లంచగొండి తనం నీతి నిజాయితీలతో సామాన్య జీవితం గడిపారని పేర్కొన్నారు భారత దేశ రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రైల్వే ప్రమాదం సంభవించగా బాధ్యతతో ఆయన పదవికి రాజీనామా చేయడం నిజాయితీకి నిదర్శనం అన్నారు పొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు ఆదర్శమైన భావాలకి ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవనం కొనసాగించాలని హింస విడనాడి ప్రశాం తమైన జీవనం జీవించేలా ప్రయత్నం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు రామిశెట్టి బాబు కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి, దేశ ప్రజలకు చేసిన సేవ లు చిరస్మరణీయమని ఆ మహ నీయున్ని స్మరిస్తూ 154వ జయంతి వేడుకలను నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించినట్లు మండల అధ్యక్షులు వీరనారా యణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యా లయం నందు మండలా ధ్యక్షుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడు కలను కార్యాలయంలో సిబ్బందితో కలసి ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహా త్మా గాంధీ దేశానికి చేసిన సేవలను యావత్తు ప్రపంచమే కొనియాడుతుం దని పలువురు ప్రసంగించారు. నిస్వార్థంగా, ఎలాంటి స్వార్థము లేకుండా శాంతియుతంగా పోరాడిన మహనీయుడని వారి సేవలు స్మరిస్తూ కొనియాడ టం మన కనీస ధర్మమని వారన్నారు. రాబోయే బావి తరాలకు ఈ మహ నీయుని సేవలు గుర్తు పెట్టు కునే విధంగా వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనం దరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మల్లికార్జున రావు, వెలుగు ఏపీఎం జి ప్రకాష్ రావు పాల్గొన్నారు.

పెరిగిన రసాయనిక ఎరువుల ధరలు

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

రబీ సీజన్ మొదట్లోనే ప్రభు త్వం మూడు రకాల రసాయనిక ఎరువుల ధరలు పెంచినట్లు వ్యాపా రుల ద్వారా తెలిసింది. రైతులు ఎక్కువగా వినియో గించే రకాలను రూ.150 నుంచి రూ.200 వరకు పెంచారు. గతంలో 20:20 రూ.1050 ఉండగా రూ.1200 పెంచినట్లు తెలుస్తోంది. అలాగే 14:35:14 రూ.1500 నుంచి రూ.1700లకు పెంచారు. 2'8:28 కూడా రూ.150 పెంచినట్లు తెలిపారు. వర్షాలు లేక రైతులు ఇబ్బం దులు పడుతుంటే ప్రభుత్వం తిరిగి రసాయనిక ఎరువుల ధరలు పెంచడంతో ఆందోళన చెందుతున్నారు. పెంచిన ధరలను తగ్గించాలని కోరుతున్నారు.

సనాతన ధర్మమే దేశానికి శ్రీరామరక్ష

బద్వేలు అక్టోబర్ 2 ప్రభాతవార్త

హిందూ ఉపాధ్యాయ సమ్మే ళనం కార్యక్రమంలో భాగం గా సోమవారం ఎస్‌బి వి ఆర్ కళాశాల లో సనాతన ధర్మం ఉపాధ్యాయుల పాత్రపై చర్చ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన ఉపాధ్యా యుడు చెన్నుపల్లె రమణారెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే భారతీ యులతో పాటు ప్రపంచ మానవాళి ఆచరించదగిన శ్రేష్టమైన మార్గమని అన్నారు. సనాతన ధర్మమే దేశానికి శ్రీరామరక్ష అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ హిందువులు ప్రతి ఒక్కరూ మన పెద్దలు అందించిన సనాతన ధర్మాన్ని తమ తమ కుటుంబాల నుంచి ఆచరణాత్మ కంగా ప్రారంభించాలన్నారు. హెడ్మా స్టర్ సుబ్బారెడ్డి మాట్లా డుతూ భారతీయులు అనదిగా ఆచరించే ప్రతి విషయంలో విజ్ఞాన శాస్త్రం దాగి ఉందని అన్నారు. బోవిళ్ళ. సుబ్బారెడ్డి మాట్లా డుతూ వెనుకబడిన హరిజన గిరిజన గ్రామాలలో దేవాలయాలు నిర్మించి సనాతన ధర్మ మార్గం వైపు నడిపించాలని అది మనందరి బాధ్యత అన్నారు. ఉపాధ్యాయుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతినెలా నిర్వ హిస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణప్రసాద్, హెడ్మాస్టర్ పెంచలయ్య, తిరు మలరెడ్డి, తుపాకుల శ్రీనివాసులు సెట్టింగ్ చిన్నయ్య రామకృష్ణారెడ్డి ఉపాధ్యా యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

సత్యభారత్ సర్వేలో 9వ డివిజన్‌కు ద్వితీయ స్థానం

కడప కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

గాంధీ జయంతి సందర్భంగా కడప నగరంలోని 50 డివిజన్లలో స్వచ్ఛ భారత్ నిర్వహించిన సర్వేలో 9వ డివిజన్ ద్వితీయ స్తానంలో నిలిచింది. సోమవారం కడపలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్, జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, కమిషనర్ సూర్యసాయిప్రవీణ్ చంద్‌లు 9 డివిజన్ సచివాలయ సిబ్బందికి అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాదేవి, 9వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవసేవ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త

154వ గాంధీ జయంతి సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వ ర్యంలో సోమవారం గాంధీ విగ్రహ నికి పూలమాల సమర్పించి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ఉషా రాణి మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అంటూ వారు చేసిన సేవల్ని గుర్తు చేశారు. గాంధీ నడిచిన బాటలో మనం కూడా నడవాలన్నారు. కార్య క్రమానికి ఇన్నర్ విల్ క్లబ్ ప్రెసిడెంట్ సరస్వతి రెడ్డి, సెక్రెటరీ ఉషారాణి, మనిశయన, కళ్యాణి,సునంద,అక్షిత పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయానికి ఆర్‌టిఐ చట్టం వర్తించదా?

సమాచార హక్కు చట్టం 4(1) నిబంధనలు ఎక్కడ?

వినియోగదారునికి కోరిన సమాచానం ఇవ్వని వైనం

సిద్ధవటం అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని సిద్ధవటం సబ్ స్టేషన్ ఆవరణంలో ఉన్న సిద్ధవటం మండలం విద్యుత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వర్తించదా ? అని పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు సమాచార హక్కు చట్టం 2005 4(1) బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సూచిక బోర్డు ఏర్పాటు చేసి ఉండాలన్న నిబంధనను పాటించకుండా ఉన్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీఎస్పీడీసీఎల్ సెక్షన్ ఆఫీసర్ సిద్ధవటం కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఆర్.టి.ఐ చట్టం వర్తించదా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి కొంతమంది వినియోగదారు లకు వారికి సంబంధించి కావాల్సిన సమాచారం అడిగిన సిద్ధవటం విద్యుత్ కార్యాలయానికి చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారి వినియోగదారులకు చెందిన సమాచారం ఇవ్వవలసిన కనీస బాధ్యత ఉన్న ఇవ్వకపోవడంతో వేరే దారి లేక సమాచార హక్కు చట్టం 2005 సమాచారం పొందాలన్నా ఇక్కడ ఆర్టిఐ చట్టం నిబంధన ప్రకారం సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేసుకోవాలన్న సూచిక బోర్డు కూడా లేకపోవడం అధికారుల విధులకు నిదర్శనం అని చెప్పవచ్చు ఈ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి ఎవరో కూడా తెలియకుండా ఉన్నదని ఇది ప్రభుత్వ కార్యాలయమా లేక ప్రైవేట్ కార్యాలయమా అనే అనుమానాలు ఉన్నాయని పలువురు బహిరంగంగానే తెలుపుతున్నారు అసలు విద్యుత్ కార్యాలయంలో ఆర్టిఐ చట్టం వర్తిస్తుందా లేదా అనే అనుమానాలు తీవ్రమవుతున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమాచారకు చట్టం 2005 వర్తించేలా సూచిక బోర్డును ఏర్పాటు చేసి ప్రజా సమాచార అధికారి వివరములను తెలియజేయా లని మండల ప్రజలు విద్యుత్ వినియోగదారులు కోరుకుంటున్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రవీణ్‌రెడ్డి మౌనదీక్ష

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా నారా చంద్రబాబు నాయుడు నారా భువనేశ్వరి నారా బ్రాహ్మణి చేపట్టిన నిరసన దీక్షలకు సంఘీ భావంగా ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సోమవారం మౌన దీక్ష చేపట్టారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయన మాట్లాడక మౌనంగా దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుం డా తప్పుడు కేసులు బనాయించి రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. టిడిపి తో ఎన్నికల బరిలో దిగకుండా కేవలం ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేసి ఎన్నికలకు వెళ్లాలని కుట్ర జగన్ చేస్తున్నారని తెలిపారు నిజంగా రాయలసీమ బిడ్డలుగా సీఎం జగన్ స్థానిక ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి ధర్మ పోరాటం చేయాల్సింది పోయి అధర్మ పోరాటానికి పూనుకున్నా రన్నారు. వీరి చర్యలు రాయలసీమకే సిగ్గు చేటు అన్నారు. నిజంగా ప్రతిపక్షాలను ఎదుర్కోవాలంటే ధర్మబద్ధంగా ఎన్ని కలలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేస్తే రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మోత మోగిద్దాం అనే కార్యక్రమం చేపట్టి అధికార పక్షం నాయ కుల చెవులకు చిల్లులు పడేలా మూత మోగిస్తే దాన్ని కూడా అవహేళనగా మాట్లాడడం రాచమల్లుకే చెల్లిందన్నారు. ఏ రాజకీయ పార్టీ విధానాల మేరకు నిరసన కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. మహిళలని చూడకుండా ప్రొద్దుటూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని విమర్శించారు. తనపై కూడా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా రాయలసీమ బిడ్డలుగా ధర్మపోరాడడానికి సిద్ధం కావాలని ఆయన ఎంతో పలికారు ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు దస్తగిరి జబీబుల్లా మస్తాన్ గోలే తాటి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు గాంధీ మార్గంలో నడవాలి

ప్రొద్దుటూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో స్నేహ భావాలతో మానవత్వాన్ని పరిమలింపజేసిన ఆదర్శవంత మైన గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పేర్కొ న్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలు స్ఫూర్తిదాయకం, ఆదర్శ నీయంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్వాచ్ఛా భారత్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం, జాతి ఉనికి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నాయకులుగా పనిచేయాల్సిన అవసరం ఉందని యావత్ భారత జాతికి కల్పించిన స్వేచ్ఛా జీవితమే ప్రతీక అని తెలిపారు. గాంధీజీ అంటే ఉన్నత ఆశయం, కార్యదీక్ష, కష్టపడే గుణాలను అలవరచుకోవా లన్నారు. ఆరోగ్యవంతమైన, స్వచ్ఛమైన సమాజాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మునిరెడ్డి ప్రధానకార్యదర్శి రమేష్ కాకర్ల, కోశాధికారి డి కే. సతీష్ బాబు, జిలాన్, ప్రసాద్, నరాల.సుబ్బారెడ్డి కమిటీ సభ్యులు అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాఠశాల, కళాశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ స్ఫూర్తితో దేశం సుభిక్షం

– షా మానవ హక్కుల రాష్ట్ర ఛైర్మన్ బి.ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

గాంధీజీ మరణించి అర్ధ శతాబ్దం గడిచినా, ఇప్పటికీ ఆయన ఆశయాలు ఆదర్శప్రాయమని గాంధీ ఆశయ స్ఫూర్తి తో నేటి పాలకులు పాలన చేస్తే దేశం సుభిక్షంగా ఉంటుందని షా మానవ హక్కుల రాష్ట్ర ఛైర్మన్ బి.ఆరీఫుల్లా అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కడప నగరంలోని ఒన్‌టౌన్ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవంలో రోజు రోజుకు కుల మతాల పేరిట హింస పెరుగుతుందని, పాలకులు ప్రజల్లో ఐక్యత పెంపొందిం చేలా గాంధీ నిర్దేశించిన అహింస మార్గంలో పాలన చేయాలన్నారు. అప్పుడే దేశం వసుదైక కుటుంబంలా వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో షా ఇంటర్నేషనల్ మానవ హక్కుల వ్యవ స్థాపకుడు షా మహ్మద్, సబ్బుడు మున్నా పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం డే - గాంధీ విగ్రహానికి వినతిపత్రం

మైదుకూరు అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం - డే "ఇండి యన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)పిలుపుమేరకు మైదు కూరు నియోజకవర్గ ఏపీయూ డబ్ల్యూజే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడి యా అధ్యక్షుడు కరెడ్ల కృష్ణ, గౌరవ సలహాదారులు కసెట్టి చంద్రమోహన్, బొమ్మిశెట్టి మోహన్ ఆధ్వర్యంలో కాజీపేట పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా కరెడ్ల కృష్ణ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రం లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అక్రిడేషన్ కార్డుల జారీలో నిబంధనలు, హెల్త్‌కార్డుల అమలు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు వంటి ఇబ్బందులు జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభు త్వం ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. కరోనాలో మరణించిన జర్నలిస్టుకు 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలన్నారు. వీట న్నింటి సాధన కోసం ప్రజా మద్దతును కూడ కట్టేందుకు "సేవ్ జర్నలిజం డే "కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ మొద్దు నిద్ర వీడి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిం చామన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని పునరు ద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంల

తంబళ్లపల్లెలో ఘనంగా గాంధీ జయంతి

తంబళ్లపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు మండలంలో సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో మండల వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూజలు చేసి దేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. సీఎం జగన్ సచివాలయ వ్యవస్థతో జీవం పోసినట్లు కొనియాడారు. ప్రతి గ్రామానికి రోడ్డు, తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాటులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏవో ఆనంద్‌కుమార్, ఎంఈవో త్యాగరాజు, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, వైస్ ఎంపీపీ కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైకాపా జిల్లా నాయకుడు రామ్మూర్తి, ఆర్‌బీకే ఛైర్మన్‌రెడ్డి, మల్‌రెడ్డి, వాటర్ షెడ్ ఛైర్మన్ వై.వి.రమణారెడ్డిలు పాల్గొన్నారు.

మహాత్మగాంధీ ఆశయాలలో ప్రతి ఒక్కరూ నడవాలి

– ఎంపీడీవో గంగయ్య

కలికిరి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మహాత్మ గాంధీ జాతిపిత ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని కలికిరి ఎంపీడీవో గంగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 14 పంచాయతీల్లో మహాత్మ గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీపద్మజా లోకవర్ధన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. కలికిరి పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలోనూ, మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలోనూ, మేడికుర్తి సర్పంచ్ నాగవేణి, పల్లవోలు పంచాయతీ సర్పంచ్ బీవీ ఆయేషా ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి పనులపై ప్రజలతో వార్డు మెంబర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, మయూరి, ఉదయ్ కుమార్, తిమ్మారెడ్డి, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై తెదేపా శ్రేణుల నిరసన

కలికిరి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచాయతీ చారాలవాండ్లపల్లెలో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై టీడీపీ యువ నాయకుడు గిరిబాబు, సీనియర్ నాయకులు శేషాద్రిరెడ్డిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వెంటనే బెయిల్ మంజూరు చేయాలని నినాదాలు చేశారు. రాష్ట్ర టీడీపీ నాయకురాలు నారా భువనేశ్వరి పిలుపు మేరకు నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వార్డు వార్డుల్లోనూ అన్నదానాలు

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. మున్సిపల్ కమీషనర్ ప్రమీల, మున్సిపల్ ఉద్యోగులు కేక్‌కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వివిదశాఖల ఉద్యోగులు ఎమ్మెల్యేను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ప్రతివార్డులోనూ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి పేదలకు అన్నదానాలు చేశారు. మార్కెట్ యార్డులో ఛైర్‌పర్సన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి పేదలకు అన్నదానం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కౌన్సిలర్లు పెద్దఎత్తున ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో పెద్దఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. జన్మదిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, ఎన్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, డిస్ రామక్రిష్ణారెడ్డి, బేబివెల్‌కం చంద్రశేఖర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

వెలుగుస్కూల్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టనందుగల వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలక్రిష్ణ, వైఎస్.మునిరత్నమయ్య, వెంకటరమణారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుద్ధిమాంద్యులకు అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. వయోవృద్ధులకు వెలుగు పాఠశాలలో సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అదే విధంగా వృద్ధులకు, వికలాంగులకు ఎనలేని సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి, శంకుతలమ్మ, ధనలక్ష్మి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజి కలలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మహాత్మ గాంధీజి కన్న కలలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం గాంధీ 154వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైతే గాంధీజి కలలు కన్నారో ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి నెరవేర్చుతున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతాయన్న దానికి అనుగుణంగానే గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యల పరిష్కారానికి సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మెన్‌లు జింకా వెంకటాచలపతి, నూర్‌అజామ్, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, బేబివెల్‌కం పాల్ చంద్రశేఖర్, ఎస్‌వి.రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగా శివారెడ్డి ఎన్నిక

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

బిటి కళాశాల ఉద్యమ నాయకుడు శివారెడ్డిని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బీహార్ లోని బెగుసరైలో గతనెల 28నుండి అక్టోబర్ 1వరకు జరిగిన ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభలో జాతీయ కార్యదర్శిగా శివారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. తిరుపతి ఎస్‌వి జూనియర్ కళాశాల ఇంటర్ చదువుతున్న సమయంలో సభ్యులుగా చేరారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై ఆందోళన, నిరసనలు వంటి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. డిగ్రీ చదువుతన్న సమయంలో 650మంది విద్యార్థులను డిబైన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బిటి కళాశాలను ప్రైవేటు వ్యక్తుల చేతుల నుంచి కాపాడేందుకు, ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ఏడాదిపాటు సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఇతను ఎస్‌విఆర్ట్స్ కార్యదర్వగా, తిరుపతి నగర సహాయ కార్యదర్శిగా, ఉమ్మడి చిత్తూరుజిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా పనిచేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నాయకత్వం వహించి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు. ఇంకా ఎన్నో పలు రకాల ఉద్యమాలు చేపట్టారు. ఈ తరుణంలో ఏపి రాష్ట్రానికి చెందిన కానాల శివారెడ్డిని జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల సిపిఐ రాష్ట్ర మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి హర్షం వ్యక్తం చేశారు.

వార్డుల్లో ప్రజాసమస్యలు పరిష్కరించండి

కమీషనర్‌కు జనసేన నాయకులు వినతి

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని జనసేన నియోజకవర్గ నాయకులు మైఫోర్స్ మహేష్ మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు విన్నవించారు. సోమవారం ఆయన బికెపల్లి ప్రాంతవాసులతో కలసి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మున్సిపల్ కమీషనర్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 1, 2,3 వార్డుల్లో ప్రజలు మౌళిక వసతలు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల సమస్యల కోసం తాను వార్డుల్లో పాదయాత్ర సైతం చేపట్టడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరాహారదీక్షలు కూడా చేపట్టామన్నారు. అప్పట్లో అధికారులు స్పందించి త్వరలోనే ఆ ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, రోడ్లు వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇంతవరకు వేయకపోవడం వల్ల గాంధీజయంతి రోజున కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

మదనపల్లెలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు దీక్ష

దీక్షకు జనసేన నాయకులు సంఘీభావం

మదనపల్లె, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ, గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి జైలులో చంద్రబాబునాయుడు చేపట్టిన దీక్షకు మద్దతుగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు దీక్ష చేపట్టారు. ఆయనకు మద్దతుగా జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, సీనియర్ టిడిపి నాయకులు మార్వూరి సుధాకర్‌నాయుడు, మాజీ కౌన్సిలర్లు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆయన బెయిల్‌పై బయటకు రావడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాన్ని ప్రజలే సాగనంపుతారతన్నారు. ఆధారాలు లేకుండా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం హేమమైన చర్యగా ఉందన్నారు. తెలుగుయువత అధ్యక్షులు చేపడుతున్న ఒక్కరోజు నిరాహరదీక్ష కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

స్వచ్ఛత భారత్ అందరి బాధ్యత

– గాలివీడు ఉపసర్పంచ్ తంగాల వెంకటరత్నం

గాలివీడు, అక్టోబర్ 2(ప్రభాతవార్త):

స్వచ్ఛత భారత్-హీ-సేవా కార్యక్రమంలో భాగంగా గాలివీడు మేజర్ గ్రామ పంచాయతీ శెట్టివారిపల్లె వార్డులో సోమవారం కాలుష్య రహిత సమాజం కావాలని గాలివీడు ఉపసర్పంచ్ తంగాల వెంకటరత్నం స్థానికులతో కలిసి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అన్నారు. చెత్తరహిత పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రాణాంతకరమైన ప్లాస్టిక్‌ను ఎవరూ వాడరాదని సూచించారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని సూచించారు. అలాగే శెట్టివారిపల్లె వార్డులో ప్రస్తుతం చెత్తవేసే చోటు తొలగించి పల్లె దిగువ ప్రాంతంలో చెత్త వేయుటకు సిమెంట్ తొట్లు త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. ఊరి మధ్యలో చెత్త వేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, అదే చోటును పరిశుభ్రంగా ఉంచటంతో పాటు అక్కడ కూర్చోవడానికి పార్కింగ్ ఛైర్స్ త్వరలోనే వేయిస్తామని కూడా ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శెట్టి కృష్ణయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అవినీతి సొమ్మును ఖజానాకు జమ చేయాలి

– వైసీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం

కడప కార్పొరేషన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అవినీతి ద్వారా సంపాదించిన అవినీతి సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని వైసీపీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక ఆర్టీసీ బస్టాండు కూడలిలో పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ స్కాం ద్వారా చంద్రబాబు రూ.371 కోట్లు అవినీతికి పాల్పడ్డారని ఆ సొమ్మును ఆయనను రాబట్టి ఖజానాకు జమ చేయాలని డిమాండ్ చేశారు.

యోగాఇన్‌స్ట్రక్టర్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్తః

షీ దివ్య యోగ విద్యాలయం , వ్యాస యూనివర్శిటీ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో రెండవ బ్యాస్ యోగ ఇన్‌స్ట్రక్టర్ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాట్ వైసీ కోర్సును ఆంధ్రప్రదేశ్ నలుమూలలు నుంచి వచ్చిన యోగాభిలాషులతో విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రస్తుతం రెండవ బ్యాచ్‌ను ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నామని అక్టోబరు 1వ తేదీ నుంచి అడ్మషన్లు ప్రారంభమవుతున్నాయని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈకోర్సు ద్వారా యోగాలోని వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన పద్ధతులు రిలాక్సేషన్, టెక్నిక్స్ మొదలైన యోగ విద్యలో ఉన్నటువంటి అనేక మెలుకువలు నేర్చుకుని తాము ఆరోగ్యాన్ని పొందడమే కాక తమ పరిసర ప్రాంతాల్లో తయారుచేసే క్రమంలో భాగంగా అనేక మంది మొదటి బ్యాచ్ శిక్షణపూర్తి చేసుకుని ఈనెల చివరిలో పరీక్షలకు హాజరవుతున్నారని అదేవిధంగా ఈనెల 1వ తేదీ నుంచి రెండవ బ్యాచ్ కొరకు నమోదు చేసుకోవచ్చునని పదవ తరగతి పాసైన ప్రతిఒక్కరు ఈకోర్సుకు అర్హులేనని తెలియజేశారు. అందరికి సౌకర్యవంతంగా ఉండేలాగా ప్రతి శని, ఆదివారాలలో ఈశిక్షణ తరగతులు ఉంటూ మూడు నెలలు పూర్తైన తరువాత పరీక్షలని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈపరీక్షలు ప్రాక్టికల్, తీయరి రెండు విధానాలలో షీ దివ్య యోగ విద్యాలయం, వ్యాస యూనివర్శిటీ వారు నిర్వహిస్తారని అనంతరం ఈకోర్సు ద్వారా పొందే సర్టిఫికేట్ వలన అనేక లాభాలు ఉన్నాయని ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా పాఠశాలలో కళాశాలలో ఆసుపత్రులు ఇంకా అనేక రకాల సంస్థలలో యోగ విద్య యొక్క అవసరం చాలా ఉందని యోగ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసే చక్కటి అవకాశం లభిస్తాయన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా షీ సంస్థ నిర్వాహకులు న్యాయ సలహాదారులు డాక్టర్ రాలయ సుధాకర్ రాయలు తెలియజేశారు. సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు 9059676789, 9948244442.

గండి దేవస్థానంలో అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలి

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలోని శ్రీగండి వీరాంజనేయస్వామి సన్నిధిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో అనేక అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో స్థాయి గల అధికారిని ఈవోగా నియమించారని, దేవాదాయ శాఖలో అసిస్టెంట్ డిప్యూటి కమిషనర్లను ఇతర శాఖల నుండి తీసుకోవడానికి వీలు లేదన్నారు. మాతృశాఖ నుండే నియమించాలన్నారు. ఇక్కడ ఇతనిని నిబంధనలకు విరుద్దంగా నియమించారని తెలిపారు. లడ్డూ 200 గ్రాములు ఉండాల్సి ఉండగా 170గ్రాములు లోపు బరువు ఉండే విధంగా చేసి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రతిరోజు 200మందికి అన్నదానం పెట్టాల్సి ఉండగా కేవలం 100మందికి మాత్రమే పెడుతూ మిగిలిన డబ్బులను దోచుకుంటున్నారన్నారు. దీనిపై ఏపీ దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శికి కూడా ఫిర్యాదులు పంపించడం జరిగిందన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై చిన్నబాబు దీక్ష

దీక్షకు మద్దతుగా మండల టిడిపి నాయకులు

రామసముద్రం అక్టోబర్ 2 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ, గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి జైలులో చంద్రబాబునాయుడు చేపట్టిన దీక్షకు మద్దతుగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు దీక్ష చేపట్టారు. ఆయనకు మద్దతుగా రామసముద్రం మండల టిడిపి నాయకులు దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. ఒక్కరోజు నిరాహర దీక్ష కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంఘీభావం తెలిపారు.

జాతిపిత గాంధీజీ జయంతి

కలకడ, అక్టోబరు 2 ప్రభాతవార్తః

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతిపిత గాంధీజీ జయంతి పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రస్తుతం మనమందరం స్వేచ్ఛగా స్వతంత్ర్యంగా ఉన్నామంటే దాని కోసం మన జాతిపిత గాంధీజీ ఉపు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం చేసి అహింసా మార్గంలో నడిచి శాంతియుతంగా మనందరికి స్వేచ్ఛ స్వతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారని అలాంటి గాంధీజీని మనం ఈరోజు స్మరించుకుని నివాళులు అర్పించాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ అన్నారు. కె.బాటవారిపల్లె సచివాలయంలో గ్రామసభ ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగింది. ఈగ్రామ సభలో వివిధ పనులను గుర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ షబానా భాను, సీనియర్ టెక్నికల్ అసిస్టెంటు రామకష్ణ, సచివాలయ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంటు షమీం, ఎఫ్ఏ వేణు, వలంటీర్లు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదినశుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

రామసముద్రం, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు జన్మదిన శుభాకాంక్షలు మండల వైసిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్‌కట్ చేసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, నందకుమార్‌రెడ్డి, కేశవరెడ్డి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, రాధారెడ్డి, గెవెన్న, దొరబాబు, విజయ్, మైనార్టీ నాయకులు సర్దార్‌బాషా, ఈశ్వర్‌రెడ్డి, జికేచంద్ర, షంషీర్, క్రిష్ణమూర్తి, రెడ్డప్ప, క్రిష్ణప్ప, నారాయణస్వామి, రెడ్డివీరేగౌడు తదితరులు పాల్గొన్నారు.

జీపీఎస్ జీవో ప్రతులను తగలబెడుతున్న ఎస్‌టీయూ నాయకులు

పీలేరు, అక్టోబరు 02 ప్రభాతవార్తః

ప్రభుత్వం విడుదల చేసిన అసంబద్ధమైన జీపీయస్ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానిక కోటపల్లె సర్కిల్ వద్ద జీవో ప్రతులను పీలేరు డివిజన్ నాయకులు తగలబెట్టారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగస్తులు 30 సంవత్సరాలు సేవ చేసి పదవీవిరమణ చేసిన తరువాత పెన్షన్ లేకుండా చేసే జీవోలను రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహేశ్వరరెడ్డి, లోకనాథరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బాల వెంకటరమణ, సత్యనారాయ, భాస్కర్‌రెడ్డి, సురేంద్ర, అల్తాఫ్, సుధాకర్, రమణారెడ్డి, రవి, నజీర్, భాస్కర్‌రెడ్డి, నందగోపాల్, అమరనాథరెడ్డి, రామకష్ణారెడ్డి, మునిరత్నం, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి చంద్రబాబునాయుడు నిరాహార దీక్షకు సంఘీభావం

చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలు

పీలేరు, అక్టోబరు 2 ప్రభాతవార్త ః

పీలేరు, కలికిరిలో శాంతియుత పోరాటానికి ప్రతీక మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి జైలులో నిరసన దీక్షకు మద్దతుగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి. పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పీలేరులో తెదేపా కార్యాలయం ముందు చంద్రబాబునాయుడు నిరసన దీక్షకు మద్దతుగా పీలేరు తెదేపా కార్యాలయం ముందు నిరసన తెలిపి తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకలు బాబురెడ్డి, అమరనాదరెడ్డి, లక్ష్మీకర,రెడ్డిబాషా, సుభాష్,తదితర మహిళానాయకురాళ్లు పాల్గొని తమ మద్దతు పలికారు. కలికిరిలో తెదేపా కార్యాలయంలో మండల అధ్యక్షులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మండలాధ్యక్షులు నిజాముద్దీన్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డికి చంద్రబాబునాయుడు, లోకేష్‌పై వ్యక్తిగత కక్షలు, అక్రమ కేసులు పెట్టడం పై ఉన్న శ్రద్ధ అభివద్ధి, ప్రజల సంక్షేమంపై లేదని పలురకాల విమర్శలు గుప్పించారు. చేయని నేరానికి చంద్రబాబునాయుడును జైలుకు పంపడం సబబు కాదని ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ ఆయనకు మద్దతు తెలియజేస్తూ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో తెదేపా సానుభూతిపరులపై అనవసరంగా కేసు నమోదుచేసి ఆనందం పొందుతున్న వైకాపా నాయకులపై ప్రజలు తిరగబడే రోజులు ఎంతోదూరంలో లేవని హెచ్చరించారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున నూతన ఆటో స్టాండు ప్రారంభం

పీలేరు, అక్టోబరు 2 ప్రభాతవార్తః

స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో బిస్మిల్లా ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదషావలి ఆధ్వర్యంలో నూతన ఆటోస్టాండ

శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు

రాయచోటి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం 154వ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.ఎం.సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ నాటికి నేటికీ వన్నె తరగని ఆదర్శమూర్తి అహింస, సత్యాగ్రహం, శాంతి, ప్రేమ వజ్రాయుధంగా చేసుకొని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన కర్మయోగిగా ఎందరో నాయకులకు ఆదర్శ ప్రాయుడని అభిప్రాయపడ్డారు. గాంధీ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగపు విద్యార్థులు కళాశాల ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు.

సనాతన ధర్మమే దేశానికి శ్రీరామరక్ష

బద్వేలు అర్బన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

హిందూ ఉపాధ్యాయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్బీవీఆర్ కళాశాలలో నూతన దర్మం ఉపాధ్యాయుల పాత్రపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యాయు డు చెన్నంపల్లె రమణారెడ్డి మాట్లాడుతూ సనాతన దర్మం అంటే భారతీయులతో పాటు ప్రపంచ మానవాళి ఆచరించదగిన శ్రేష్టమైన మార్గమమన్నారు. సనాతన దర్మమే దేశానికి శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా తెలిపారు. హెడ్మాస్టర్ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ భారతీయులు అనాదిగా ఆచరించే ప్రతి విషయంలో విజ్ఞాన శాస్త్రం దాగి ఉందని తెలిపారు. బోవిల్ల సుబ్బారెడ్డి, ఉపాధ్యాయుడు సంజీవరెడ్డి లు మాట్లాడారు. కార్యక్రమంలో కీష్ణప్రసాద్, హెడ్మాస్టర్ పెంచలయ్య, తిరుమల రెడ్డి, తుపాకుల శ్రీనివాసులు, సెట్టింగ్ చిన్నయ్య, రామకృష్ణారెడ్డి, పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

– బద్వేలులో సేవ్ జర్నలిజం డే కార్యక్రమం విజయవంతం

బద్వేలు అర్బన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మహాత్మ గాంధీ జయంతి రోజు సందర్భంగా సేవ్ జర్నలిజం డే కార్యక్రమం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, సుదర్శన్‌రెడ్డి, సాంభశివరావు, కిశోర్, మస్తాన్‌రెడ్డి, దేవిరెడ్డి సురేష్‌బాబు, జానీతో పాటు పలువురు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులతో సమావేశమయ్యారు. అనంతరం మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జర్నలిస్టుల సమస్యలపై మహాత్మ గాంధీజీకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్‌తో పాటు పలువురు మాట్లాడుతూ మన రాష్ట్రంలో సేవ్ జర్నలిస్టుడేను విజయవంతం చేయాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు బద్వేలు పట్టణంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. గత నాలుగున్నరేల్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం రాలేదని అడ్డగోలు నిబంధనల కారణంగా అక్రిడేషన్ జారీ అరకొరగా జరిగిందని తదితర సమస్యలను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రసాద్, వెంకటేష్, రాజా శంకర్, సుభాష్, రమేష్, రఘు, అనిల్, సుబ్బారావు, కిశోర్, మౌలాలి, రవితో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌జీవో హోంలో రౌండ్ టేబుల్ సమావేశం

అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి మైదుకూరు రోడ్డులోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఎన్జీవో సంఘం నాయకులు నరసింహారెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

జమ్మలమడుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 20వ రోజుకు చేరుకున్నారు. ఈ దీక్షలకు జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జాతిపిత జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహనీయులకు ఘనంగా నివాళి

రాయచోటి రూరల్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యం కలలను నెరవేర్చిన ఘనత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీదే అని పీసీసీ డెలిగేట్ గోల్డ్ అల్లా బకాస్, ఎస్ఎండీ గౌస్, కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షుడు శర్వాణి, ఫారూక్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మహనీయులు జాతి పిత గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలు కాంగ్రెస్ చేసుకున్న అదృష్టమన్నారు. దేశానికి చేసిన సేవను శాంతి, అహింసతోనే స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ కార్యకర్తలు, నాగమునిరెడ్డి, రాందాస్, కుమార్, శేఖర్, మనోజ్, నవీన్, బషీర్, ఇమ్రాన్‌ఖాన్, ఇర్ఫాన్, హైదర్, బాబ్జీ పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను నెరవేర్చాలి

దువ్వూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవోకార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మహాత్మ గాంధీ ఆలోచనలు యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకమన్నారు. దువ్వూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రాయుడు, కార్యదర్శి వీరారెడ్డిలు గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో రామచంద్రారెడ్డి, ఈవోఆర్డీ శివప్రసాద్, ఏవో బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవాలి

– మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవను వివరించారు. యువత, ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ దస్తగిరి, ఉప సర్పంచ్ రాజజారెడ్డి, సైమన్, రవి ఆచారి, శ్రీదర్‌రెడ్డి, మానవతా సభ్యులు ప్రసాద్ యాదవ్, బాలసుబ్రమణ్యం, అబ్దుల్ నబీ, శివయ్య, బాబ్‌జాన్, రంగారెడ్డి, నారద, రామాంజనేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

కడప వైద్యవిభాగం, అక్టోబరు 2, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం సాయంత్రం 7 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకులు అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని సీనియర్ నాయకులైన చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి 23 రోజులుగా సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ టోర్నీ పోస్టర్‌ను విడుదల చేసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 14, 15 తేదీల్లో రాష్ట్రస్థాయి జర్నలిస్టు షటిల్ టోర్నమెంట్‌కు అతిథ్యమివ్వనుంది. ఈ టోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల జర్నలిస్టు టీంలు పాల్గొననున్నాయి. ఈ టోర్నీకి సంబంధించి పోస్టరును కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి లింగాల మండలం పార్నపల్లెలోని చిత్రావతి ఆడిటోరియంలో జర్నలిస్టులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అలాగే టోర్నీ ప్రారంభ, బహుమతుల ముగింపు కార్యక్రమానికి ఎంపీ అవినాష్‌రెడ్డి హాజరు కావాలని జర్నలిస్టు నాయకులు ఆహ్వానించారు.కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఛైర్మన్ భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు రామాంజులరెడ్డి, చంద్ర, శివకేశవరెడ్డి, టోర్నమెంట్ కన్వీనరు రమణారెడ్డి, టోర్నీ నిర్వాహక కార్యవర్గ సభ్యులు రమేష్, డాక్టర్ వివేక్‌యాదవ్, కృష్ణకుమ్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల వీడిన బాధ్యత మరువని ఉపాధ్యాయుడు

– ప్రతి ఏటా గాంధీ జయంతి వేడుకలు

సంబేపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

ఆయన బదిలీపై వెళ్లిన ఓ ఉపాధ్యాయుడు 20 సంవత్సరాల క్రితం తాను పనిచేసిన పాఠశాలకు వచ్చి పిల్లతో కలిసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన పేరే రెడ్డన్న. ప్రస్తుతం చిన్నమండెం మండలం చిన్నరస్సుపల్లె పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గత 20 సంవత్సరాల క్రితం సంబేపల్లె మండలం పెద్దజంగంపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేశారు. అప్పట్లో దాతల సహకారంతో పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిఏటా గాంధీ జయంతి వేడుకలను విద్యార్థులు, గ్రామస్థులతో కలిసి ఘనంగా జరుపుకుంటున్నారు. సంబేపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింహులు, పలు ప్రభఉత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ సిబ్బంది గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

పరిసరాలను పరిశుభ్రత పాటించండి

– డా.సమీరా భాను

పెండ్లిమర్రి, అక్టోబరు 2, ప్రభాతవార్త:

మండలంలోని బెస్తం రాజుపల్లె హరిజనవాడలో పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.సమీరా భాను ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతమ్మ, హెల్త్ అసిస్టెంట్ చంద్రమోహన్, చైతన్య, ఆశా వర్కర్లు సుబ్బమ్మ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

– 300మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దేశానికి మంచి పేరు తీసుకువచ్చే దిశగా ముందుకు సాగాలని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్పలు అన్నారు. పులివెందులలోని ఎస్సీ వసతిగృహంలో సోమవారం జున్నపాల వరహాల్ వినోద్‌కుమార్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైఎంసిఏ హైదరాబాదు సమస్త జున్నపాల బాలస్వామి ఫౌండ్ మేనేజింగ్ సమక్షంలో 300మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది ప్రతి ఒక్కరిలో ఉండాలని ముఖ్యంగా ఈ ట్రస్టు ద్వారా హాస్టల్‌లో చదువుకునే పేద విద్యార్థులకు సహాయ సహకారాలను అందిస్తూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని విద్యకు పేదరికం అడ్డుకాకూడదని ఉద్దేశంతో ఎన్నో పథకాలను తీసుకువచ్చి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ వీడియోను తీసుకువచ్చి ఈరోజు ఎంతో మందికి విద్యనందిస్తున్న ఘనత సీఎందే అన్నారు. అంతకు మునుపు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఏఎస్‌డ బ్ల్యూ రామాంజనేయులు, వార్డెన్ విక్టర్ ప్రసాద్, గణేష్‌బాబు, ఐజాక్ రాజారత్నం, నల్ల శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుక

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 2ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ జాతిపిత మహాత్మాగాంధీ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ అహింసే ఆయుధంగా సాతంత్ర్యమహాసంగ్రామాన్ని జయించిన యోధుడు, భారతావని ఏకతాటిపైకితెచ్చి, సాతంత్ర్యం సిద్ధించే వరకు అహర్నిశలు శ్రమించి, అనేకసార్లు జైలు పాలైన కూడా అవిశ్రాంతంగా స్వాతంత్ర్య కోసం పోరాడి బ్రిటిష్ బానిసత్వం నుంచి భారత జాతికి విముక్తి కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, ముజాహిద్, సోహెల్ ఫర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళులు

పులివెందుల, అక్టోబరు 02, ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను సోమవారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు మహాత్మా, శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి వారు చేసిన సేవల గురించి స్మరించుకున్నారు. అనంతరం పురపాలిక కార్యాలయం నుండి పాత బస్టాండు వరకు లయోలా కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సింహాద్రిపురం ః శాంతియుత మార్గమే గాంధీజీ ధ్యేయమని సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు వెన్నపూస రామమోహన్‌రెడ్డి అన్నారు. అహింస, సత్యానికి మార్గదర్శి అయిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం సింహాద్రిపురం మార్కెట్ కమిటి కార్యాలయంలో అధ్యక్షుడు వెన్నపూస రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి శాంతియుత మార్గంలో స్వాతంత్ర్యం సాధించి పెట్టిన గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరు గాంధీజీ బాటలో నడవాలని కోరారు. అనంతరం మార్కెట్ యార్డు ఆవరణలో ఆయన మొక్కలు నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు జి.నాగేశ్వర్‌రెడ్డి, సభ్యులు వి.శ్రీనివాసులురెడ్డి, బి.విజయ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

– పులివెందుల రూరల్ ః స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో సోమవారం పులివెందుల మార్కెట్ యార్డు నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చీనీ రైతులు, వ్యాపారస్థులు, మార్కెట్‌యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

– వేంపల్లె ః మహాత్మాగాంధీ ఆశయ సాధనకు అంకిత భావంతో పనిచేయాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్ముని



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, వైకాపా యువనేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వార్డు సభ్యులు అంజి, బీకారి, బండల షుకూర్, సునీల్, పంచాయతీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని, నిరాడంబర నేత లాల్ బహదూర్ శాస్త్రి 118వ జయంతిని వేంపల్లెలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ సంస్కారం లేని విద్య, మానవత్వం లేని శాస్త్ర విజ్ఞానం, శ్రమలేని ధనం, నీతి లేని వ్యాపారం, సిద్ధాంతం లేని రాజకీయం, తదితర వాటిని గాంధీ వివరించారని తెలిపారు. భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నీతి, నిజాయతీకి మారు పేరన్నారు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. జై జవాన్.. జైకిసాన్ నినాదం ప్రతి భారతీయుని చెవుల్లో నేటికీ ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామకిష్ణ, నరసింహారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, సుబ్బరాయుడు, రవి, వినయ్, మాస్, వెంకటేష్, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

– ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో ః సమాజ మార్పు విద్యార్థులతోనే మొదలవ్వాలని ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీట్రిపుల్ఐటీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. డైరెక్టరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్ముని జీవితగాథను తెలుసుకుని ఆయన చూపించిన బాటలో నడవాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా క్యాంపస్ ప్రాంగణంలో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ రత్నకుమారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటరు మధుసూధన్, అధికారులు రమేష్, విశ్వనాథరెడ్డి, వివేక్, దీప్తి, అసోసియేట్ డీన్ రాఘవరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

బద్వేలు అర్బన్, అక్టోబరు 2, ప్రభాతవార్త:

గాంధీ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు సుబ్బారావు, సెక్రటరీ నాగరాజా వైసీపీ ప్రెసిడెంట్ చలమయ్య, వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగలా సురేష్‌బాబు, ట్రెజరర్ చంద్రశేఖర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మైదుకూరు రోడ్డు, పోరుమామిల్లరోడ్డులోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం పాదాచారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు సుబ్బారావు, సెక్రటరీ నాగరాజాతో పాటు పలువురు మాట్లాడుతూ అహింస, శాంతితో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గొప్ప స్వాతంత్ర్య ఉద్యమ నేత అని ఆయన సేవలను కొనియాడారు. బ్రిటీష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన మహనీయుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీకి నివాళి

మహాత్మ జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, స్టేట్ ఉపాధ్యక్షురాలు దేవి, జనరల్ సెక్రటరీ లలిత, సెక్రటరీ ధనమ్మతో పాటు పలువురు మహిళలు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మహాత్మగాంధీ సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, కుమారి, కల్యాణి, వరలక్ష్మి, వెంకట సుబ్బమ్మ, లక్ష్మినారాయణమ్మ, తులసి, లక్ష్మీదేవితో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

ముక్కారూపందనరెడ్డి ఫౌండేషన్ ద్వారా వికలాంగులను ఆదుకుంటాం

– ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, అక్టోబరు 2, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న వికలాంగ సోదరులకు ఎటువంటి కష్టం వచ్చినా ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి సూచించారు. కష్టాల్లో ఉన్నప్పుడే ఏ కష్టం వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించి ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన సూచించారు. పలుచోట్ల పలు ప్రాంతాల్లో వికలాంగుల సోదరులు ఇబ్బందులను వారు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. ఆయన స్వగృహం ముక్కవారిపల్లెలో వికలాంగుల అధ్యక్షుడు మల్లు సుబ్బారెడ్డితో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి పెనగలూరు మండలంలో దేవా అనే చిన్నారికి రూ.25వేలు ఆసుపత్రి ఖర్చులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 2ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు రితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోరుమామిళ్ళలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు నారా చంద్రబాబు నాయుడు అ క్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో మహాత్మా గాంధీ దగ్గర నిరసన చేశారు.

దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలి

సింహాద్రిపురం, అక్టోబరు 02, ప్రభాతవార్త :

దొ